## దసరా మహోత్సవములు

## అక్టోబరు 2005

ప్రేమస్వరూపులారా!

ఇంతవరకు మన పండితులు ఎంతయో ఆనందముగా అందరిని ఆనందములో ముంచారు. నేను యిప్పుడు యేమి మాట్లాడాలి? ఏదో మూడు మాటలు మాట్లాడితే మీకు సంతోషమోతుందని నిల్చాను. ఈ పాంచభౌతికమైన దేహము యేనాటికి సత్యము కాదు. నిమిషనిముషమునకు కొన్ని జబ్బులు వస్తుంటాయి, యేవేవో కొన్ని బాధలు వస్తుంటాయి. కాని, నాకు ఎట్టి జబ్బులు మొటినుండి లేవు. నన్ను చూచి పిల్లలు యేవిధంగా ఆనందిస్తున్నారో, అదేవిధముగా నా జీవితానికి పిల్లలు యెంతనో సహాయము చేస్తూ వచ్చారు. కనుక, పిల్లల ఆనందము చేతనే నేను యింతవరకు ఉండగలిగాను. నా పిల్లలు నా ప్రాణము. కాలేజీలు దేశముయొక్క సౌభాగ్యము కోసమని నేను ప్రారంభించాను. ఈనాడు భారతదేశమందు అనేక అవస్థలకు గుఱైపోతున్నారు మానవులు. అది చూచి నాకు మరింత బాధగా ఉంటున్నాది. రేపటి దినము మీకు అన్ని వివరముగా బోధించి సంతోషపెడతాను. ఇప్పుడు యీ ఉపన్యాసకులు చెప్పిన విషయములు చాలా ఆనందముగా ఉంటున్నవి. నేనుకూడా ఆనందముగానే ఉన్నాను. రేపటి దినము నా ఆనందాన్ని పంచుతాను. మీరు యేమాత్రము విచారించక మీమీ స్థానములకు చేరండి. నేను నిల్చోటము మీకు ఆనందమైంది. రేపటిదినము యింకా చాలా ఆనందాన్ని యిస్తాను. ఓంశ్రీసాయిరాం భగవాన్ శ్రీశ్రీశ్రీసత్యసాయిబాబా ప్రశాంతినిలయము.

ప్రేమ ముదిత మనసే కహో రామరామరాం....

(2005 అక్టోబరు 6వ తేదీ దసరా సందర్భముగా భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం)